

## టాటా లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్‌ని ప్రారంభించిన నేలకొండపల్లి ఎస్ఐ సంతోష్

**ఖమ్మం రాజముద్ర న్యూస్ :** నేలకొండపల్లి మండల కేంద్రంలో పసుమర్తి ఫైనాన్సియల్ సర్వీస్ ఆధ్వర్యంలో టాటా లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ఆఫీస్ ను నేలకొండపల్లి ఎస్ఐ సంతోష్ ఈ రోజూ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ సంతోష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ తో ఆర్థిక భరోసా కల్పించు కోవాలి అని ప్రతీ గ్రామం లో ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ ప్రాధాన్యత పై అవగాహనా కల్పించాలని పసుమర్తి ఫైనాన్సియల్ అసోసియేట్ పసుమర్తి శ్రీనివాస్ కు సూచించారు. ఇన్సూరెన్స్ బాండ్ ను ఎస్ ఐ సంతోష్ చేతుల మీద కస్టమర్ యర్రా కోటేశ్వరరావు కు అందించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం బ్రాంచ్ స్టాఫ్ మరియు చీఫ్ బిసినెస్ లీడర్ సౌజన్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.




## ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి

**వాజేడు, రాజముద్ర న్యూస్:** వాజేడు ఎంపీపీఎస్ నాగారం పాఠశాలలో గిరిజన పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండా150 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ఇప్ప బాలాజీ మాట్లాడుతూ..గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి సంస్కృతి సంప్రదాయాల హక్కుల చట్టాలలను కాపాడాలని అన్నారు. బిర్సా ముండా ఉద్యమ స్ఫూర్తి ఎంతో గొప్పదని కొనియాడారు. బిర్సా ముండా 1875 సంవత్సరంలో నవంబర్ 15న జార□ండ్ లో ఉలి హాత్ గ్రామంలో జన్మించాడు ఆయన అతి చిన్న వయసు నుండి ఉద్యమ స్ఫూర్తి అటవీ సంపద భూమి హక్కుల పరిరక్షణ భూమిపైన గిరిజనులకు ఉన్న హక్కులను స్థానిక భూసాములు బ్రిటిష్ వారు లాక్కోవడం పట్ల తీవ్రంగా ఖండించారు. వారిని ఎదిరించిన మహాయోధుడు బిర్సా ముండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింత మనోజ్ కుమార్, ఏటిఏ వాజేడు మండలం అధ్యక్షులు మేడే జనార్ధన్, ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు బోదెబోయిన సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భగవాన్ బిర్సా ముండా ఆదివాసీ హక్కుల సాధనలో అగ్రగామిగా నిలిచారు

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** భగవాన్ బిర్సా ముండా ఆదివాసీ హక్కుల సాధనలో అగ్రగామిగా నిలిచారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం గొల్లగూడెం ఏజీహెచ్ఎస్ లో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బిర్సా ముండా 19వ శతాబ్దపు చివరిలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉల్గులాన్ ఉద్యమానికి నాయకత్వం వహించారని, 1875 నవంబర్ 15న జార□ండ్ రాష్ట్రంలోని ఉలిహతు గ్రామంలో జన్మించి, ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. బిర్సా ముండా ఉద్యమ చరిత్రలో స్ఫూర్తిదాయకమైన నాయకుడని, ఆయన ధైర్యం, త్యాగం కారణంగా ఆదివాసీలు ఆయనను "బిర్సా భగవాన్"గా ఆరాధిస్తున్నారని చెప్పారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం నవంబర్ 15న 'జన్జాతీయ గౌరవ్ దివస్'గా ప్రకటించడం గర్వకారణమని వివరించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయలక్ష్మి, ఖమ్మం, వైరా ఏటిడిఓలు, ఏసీఎంఓ., ఎస్సిఆర్పి, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయ బృందం, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## కుక్క కరిచిన కేసుల్లో ప్రత్యేక పర్యవేక్షణ అవసరం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, నవంబర్ 15:** కుక్కలు, కోతులు కరిచిన బాధితులకు వైద్యపరమైన చికిత్సలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శనివారం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా చికిత్స కోసం వచ్చిన వృద్ధులతో మాట్లాడి ఆరోగ్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల కోసం అవసరమైన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని వారికి సూచించారు. ఒక వృద్ధురాలికి అవసరమైన మందులను స్వయంగా అందజేశారు. 40 ఏళ్లు దాటిన మహిళలకు విటమిన్, ఐరన్, కాల్షియం మాత్రలను అందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించిన కలెక్టర్, కుక్కలు, కోతి కరిచిన వారిపై చికిత్స పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ తప్పనిసరిగా కొనసాగించాలని ఆదేశించారు. చిన్నారుల నెలవారీ టీకాలు, గర్భిణీల నాలుగు ఆరోగ్య పరీక్షలను 100 శాతం పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళ ఆరోగ్య పరీక్షలు, అందించే సేవల వివరాలను తెలియజేసే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.





# ప్రజల అభిమానమే పెద్ద పదవి

- పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి
- పర్యటనలో పలు కుటుంబాలకు పరామర్శ
- ఎమ్మార్పీఎస్ శ్రేణులకు నలభై వేలు ఆర్థిక సాయం

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** ప్రజలకు సేవ చేయటానికి పదవులతో పని లేదని,ప్రజల అభిమానమే పెద్ద పదవి అని పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఇంచార్జ్ కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండ లంలో శనివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా మాదిరిపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. పిండిప్రోలు గ్రామంలో ఇటీవల మరణించిన కట్టోజు గోవిందమ్మ కుటుంబాన్ని సందర్శించి,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వేదుళ్ల చెరువు గ్రామంలో సీనియర్ జర్నలిస్టు చిరసవాడ సత్యం మాతృమూర్తి నాగమ్మ మరణిం చగా ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని సందర్శించి, నాగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కుమారులు సత్యం,వెంకటేశ్వర్లు కి మనోధైర్యం కల్పించారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న సత్యం కుమారుడితో మాట్లాడి విజయవంతంగా మెడిసిన్ పూర్తి చేసి తల్లితండ్రు లకు మంచి పేరు తెచ్చేలా ప్రజలకి వైద్య సేవలు చేయాలని సూచించారు. తదుపరి పులకాని మంగమ్మ మరణించిన విషయం తెలుసుకుని ఆమె నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని కుటుంబానికి భరోసా కల్పించారు.

### చిన్నారి పాపకి అండగా ఉంటా..!

బలరాం తండాలోని నిరుపేద కుటుంబానికి చెందిన ధరావత్ పంతు కూతురు మల్లికను కూసుమంచి మండలంలోని గైగోళ్లపల్లి శివారు సంధ్యతండాకి చెందిన భూక్యా ఉపేందర్ తో వివాహం జరిపించారు. గర్భవతిగా ఉన్న సమయంలో మల్లిక పండంటి పాపకు జన్మనిచ్చిన తర్వాత ఆరోగ్యం క్షీణించి మృతిచెందింది. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం కావడంతో పాప పోషణ వారికి భారంగా మారింది. పర్యటనలో ఉన్న కందాళ స్థానిక బిఆర్ఎస్ నాయకులు విషయాన్ని తెలుపగా స్పందించిన ఆయన స్వయంగా పంతు కుటుంబాన్ని సందర్శించి మల్లిక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాప పరిస్థితి వివరాలు తెలుసుకుని ముప్పై వేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందిం చారు. భవిష్యత్ లోనూ చిన్నారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. డిల్లి పర్యటనకు వెళ్లేందుకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల నాగభూషణం, గోవింద సురేష్,లపంగి రాములు చింతలపాలెం అడ్ రోడ్ వద్ద మాజీ ఎమ్మెల్యే కందాళను కోరగా వారికి నలభై వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న,మాజీ సర్పంచులు దేవరం దేవేందర్ రెడ్డి,మంచా నాయక్, మాలోత్ భిక్షం,మాజీ ఎంపిటిసి పులుగుజ్జు వెంకటేశ్వర్లు, నాయకులు చామకూరి రాజు,ఆర్మీ రవి,పరికపల్లి చంద్రశేఖర్, చామకూరి శరత్,పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# 42% బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆక్రోష సభ

### కామారెడ్డి గడ్డ నుండి ఆక్రోశించిన బీసీ ఎస్సీ ఎస్టీ జనం




**కామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** కామారెడ్డి ప్రతీ ఉద్యమానికి పుట్టినిల్లు లాంటిది అలాగే నిన్నటి రోజు జరిగిన బి. సి.ల 42% బిల్లు కోసం జరిగిన సభకు హాజరైన జనం చూస్తే మరో ఉద్యమం కామారెడ్డి నుండి మొదలైందని చెప్పక తప్పదు. అది ఎన్నికల సభ కాదు పైసలిస్తే వచ్చిన జనం కాదు తమ స్వధర్మం తెలుసుకొని కేవలం 42% రిజర్వేషన్ కోసం తెలుసుకొని ఆ దిశగా ఉద్యమం చేద్దాం అని వచ్చిన జనం మాదిరి కూడా అనిపించలేదు అక్కడకు వచ్చిన జనం విద్యావంతులు ,మేధావులు,మామూలు జనం ఏ సభకైన జనాలు మద్యలోనుండి వెళ్ళి పోవటం చూస్తాం కానీ రాత్రి తొమ్మిది గంటలు కావస్తున్నా మధ్యాహ్నం రెండు గంటల నుండి కూర్చున్న చోట నుండి కదలకుండా ఉన్నారంటేనే మరో ఉద్యమానికి బీజం పడిందని భావించవచ్చు. వక్తలు రిటైర్డ్ కలెక్టర్ చిరంజీవులు, రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య,విశారదన్ మహారాజ్, బాలరాజు గౌడ్, అంబాల నారాయణ గౌడ్,మాట్లాడుతున్నంత సేపు జనం నిశ్శబ్దంగా వినటం చూస్తే తప్పకుండా ఒక ప్రళయం మొదలైంది అని అనిపించక మానదు. ఈశ్వరయ్య సార్ మాట్లాడుతూ ఎన్నేళ్లు ఎన్నాళ్లు జాగృతం కావలని లెక్కలతో సహా చెప్పటం అలాగే చిరంజీవులు సార్ మాట్లాడుతూ ప్రతీ బి.సి, ఎస్సీ, ఎస్టీ, ప్రతీ గ్రామ గ్రామంలో ప్రతి మండలంలో జాగృతం కావలసిన సమయం ఆసన్నమైందని మాట్లాడటంతో వేదిక కింద ఉన్న వారితో సహ వేదిక పైన ఉన్నవారు కూడా ఓపిక సహనంతో పిడికిలి బిగించి సంఘీభావం తెలపటం తో సభ కరతాళ ధ్వనులతో మార్మోగింది. విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ రక రకాల ఉద్యమాలు చేసాం కానీ ఎవరికోసం అనేది ఆలోచించండి ఇప్పుడు చేసేది మన కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం రాజ్యాంగ బద్దంగా అహింసా మార్గాన ఒక ఆలోచన విధానంతో ముందుకెళ్ళి ప్రతి గ్రామం నుండి ప్రజలు కదిలి గల్లీ నుండి ఢిల్లీ వరకు అంటే పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో 42% బిల్లు తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టించుకొని అంతటితో ఆగకుండా కేవలం స్థానిక సంస్థల్లో నే, కాకుండా చట్ట సభల్లో సైతం ఈ రిజర్వేషన్ వర్తించే టట్లు ,పోరాటం అంటే ప్రస్తుత రాష్ట్ర, కేంద్ర పాలకుల పై ఒత్తిడి తీసుకు వచ్చి రాజ్యాధికారం వైపు ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో చిరంజీవులు సార్, రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య,విశారదన్ మహారాజ్,సినిమా దర్శకుడు తెలంగాణ శంకర్,విమలక్క, బాలరాజు గౌడ్ అంబాల, నారాయణ గౌడ్ అంబాల, ఉస్మానియా, కాకతీయ విద్యార్థి నాయకులు, స్థానిక నాయకులు రమేష్ బాబు డాక్టర్ , డాక్టర్ పుట్ట మల్లికార్జున్, విఠల్, అడ్వకేట్ ఆజాద్,నంద రమేష్, ఆహ్వాన కమిటీ కన్వీనర్ మార్కంటి భూమన్న, కో కన్వీనర్ క్యాతం సిద్ధిరాములు పాల్గొన్నారు.



## మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్, నవంబర్ 15:** మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతగిరిలోని అన్నపూర్ణ జలాశయంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు చొప్పరి రామచంద్రంతో కలిసి రెండు లక్షల ఉచిత చేప పిల్లలను జలాశయంలో విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం ద్వారా చెరువుల్లో మత్స్య సంపద పెరిగి, మత్స్యకారులకు స్థిరమైన జీవనోపాధి లభిస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలు మత్స్యకారుల ఆర్థిక పరిస్థితిని గణనీయంగా మెరుగుపర్చడమే లక్ష్యమని చెప్పారు. జిల్లా మత్స్య కార్మిక సహకార సంఘం అధ్యక్షులు చొప్పరి రామచంద్రం మాట్లాడుతూ, జిల్లాలో 168 సొసైటీల పరిధిలో మొత్తం 456 చెరువులు ఉన్నాయని, అందులో 198 చెరువుల్లో ఇప్పటివరకు ఒక కోటి 48 లక్షల ఉచిత చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. మిగతా చెరువుల్లో త్వరలోనే చేప పిల్లల కల్పన పూర్తిచేస్తామని చెప్పారు. జిల్లాలో దాదాపు పది వేల మంది మత్స్యకారులు చేపలపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న నేపథ్యంలో, వారి సంక్షేమార్థం ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నదని వివరించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు చొక్కాల రాము, ఏఎంసీ చైర్ పర్సన్ ఐ.రెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, డైరెక్టర్ రాజేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తీగల పుష్పలత, అనంతగిరి ముత్యాల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కొల్లాపురి అంతగిరి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకటరమణా రెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎలివేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుమ్లాపూర్ చెక్‌పోస్ట్ వద్ద పట్టుబడ్డ కాపర్ దొంగలు

**కరీంనగర్, నవంబర్ 15:** కరీంనగర్ జిల్లా గ్రామీణ పరిధిలో గత కొన్ని నెలలుగా కాపర్ వైర్లు, విద్యుత్ మోటార్ వైర్లు, పశువులు, పందులు, గొర్రెలు-మేకలు వంటి ఆస్తులను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. చొప్పదండి మండలం గుమ్లాపూర్ చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల సమయంలో ఆరుగురు నిందితులు పోలీసుల గుత్తాధిపత్యంలో చిక్కారు. తరువాత వారిని కమిషనరేట్ కార్యాలయంలో మీడియా ముందుంచిన సిపి గౌస్ అలం మాట్లాడుతూ, నిందితుల వద్ద నుంచి బోలెరో వాహనం, అశోక్ లేల్యాండ్ వాహనం, మోటార్ సైకిల్, అలాగే దొంగిలించిన కాపర్ వైరు 3 క్వింటాళ్లు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. వీటి విలువ సుమారు రూ. 20 లక్షలు ఉంటుందని తెలిపారు. దొంగతనాలకు సంబంధించిన కేసుల్లో ఇంకా ఎనిమిది మంది పరారీలో ఉన్నారని, త్వరలోనే వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని సిపి స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో రూరల్ ఏసిపి విజయ్ కుమార్ నేతృత్వంలోని బృందం విశేష కృషి చేసిందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్, చొప్పదండి సీఐలు ప్రదీప్, సంజీవ్, ఎస్సైలు వంశీ కృష్ణ, నరేష్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

